www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
24.01.2024
సంపుటి:2 సంచిక:95

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## హిమంత బిస్వా శర్మ ..
# అత్యంత అవినీతి సీఎం

- ఆయనపై క్రిమినల్ కేసులు పెట్టండి
- నా యాత్రనే అడ్డుకుంటావా?
- అస్సోంలో నిరుద్యోగం భారీగా పెరిగింది
- రైతులు రోజు రోజుకు ఇబ్బంది పడుతున్నరు..
- 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' లో రాహుల్ ఫైర్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర అస్సాంలో ఉద్రిక్తంగా మారుతోంది. రాహుల్ గాంధీకి అడుగడుగునా అడ్డంకులు ఎదురు అవుతున్నాయి. కొన్ని చోట్ల పోలీసులు అనుమతి నిరాకరిస్తే.. మరికొన్ని చోట్ల బీజేపీ శ్రేణులు రాహుల్ యాత్రను అడ్డుకుంటున్నాయి. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంటుంది. సోమవారం ఓ ఆలయంలోకి వెళ్లకుండా రాహుల్ గాంధీని అడ్డుకున్న అధికారులు.. ఇవాళ గౌహతిలో యాత్రను అడ్డుకున్నారు. దీంతో అస్సాం ప్రభుత్వ తీరు.. సీఎం హిమాంత బిస్వా శర్మపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత అవినీతి సీఎం హిమాంత బిస్వా శర్మ అని తీవ్ర విమర్శలు చేశారు.

హిమాంత బిస్వా శర్మ బెదిరింపులకు భయపడేది లేదని.. ఎట్టి పరిస్థితుల్లో అస్సాంలో యాత్రను కొనసాగిస్తామని రాహుల్ తేల్చిచెప్పారు. జోడో యాత్రను అడ్డుకోవడం ద్వారా మాకే మంచి పబ్లిసిటీ లభిస్తోందన్నారు. అస్సాంలో ఎక్కడికెళ్లినా అవినీతి, నిరుద్యోగం, అక్రమాలే కనిపిస్తున్నాయి నిప్పులు చెరిగారు. బీజేపీ వ్యవహరిస్తోన్న తీరు దేశమంతా గమనిస్తోందని అన్నారు. ఇదిలా ఉంటే.. మరోవైపు రాష్ట్రంలో రాహుల్ గాంధీ శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని.. ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డీజీపీని సీఎం బిస్వా శర్మ ఆదేశించారు. అంతేకాకుండా రాహుల్ గాంధీని రావణుడితో పోల్చాడు బిస్వా శర్మ. రాహుల్ గాంధీని సీఎం రావణుడితో పోల్చడంపై కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు.



# సీఎంను కలిసిన.. నలుగురు
# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- హాట్ టాఫిక్‌గా మారిన భేటీ
- రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామం..
- హైకమాండ్‌కు చెప్పకుండానే అడుగులు
- కాకా రేపుతున్న రేవంత్, కోమటిరెడ్డి కామెంట్స్

> తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకోవడం హట్‌టాపిక్‌గా మారింది. సీఎంను కలిసిన సునీతా లక్ష్మారెడ్డి నర్సాపూర్ నుంచి, కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నుంచి, గూడెం మహిపాల్ రెడ్డి పఠాన్‌చెరు నుంచి, మాణిక్ రావు జహీరాబాద్ నుంచి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన ఈ నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యేలు సీఎంను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వారంతా ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన వారు కావడంతో వీరి భేటీ రాజకీయాల్లో పెద్ద దుమారమే రేగుతోంది.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమావేశమైన వారిలో సునీతా లక్ష్మారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకురాలిగా క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆమె నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు కలవడం మరింత ఆసక్తికరంగా మారింది. త్వరలోనే అసెంబ్లీ నియోజకవర్గాలపై సమీక్ష చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఆ మరుసటి రోజే ఈ ఎమ్మెల్యేలు ఇలా సమావేశం కావడం గమనార్హం. అందులోనూ హైకమాండ్‌కు

..మిగతా 2 లో

# హైదరాబాద్ నీటి సరఫరాకు డేంజర్ బెల్స్!

నాగార్జున సాగర్‌లో ప్రస్తుతం నీరు 18 టీఎంసీలే..

..మిగతా 2 లో



# బీజేపీ చేతిలో జగన్ కీలుబొమ్మ

- పేదల పక్షాన నిలబడేందుకే వచ్చా
- షర్మిలను కలిసిన బెంతొరియా ప్రతినిధులు
- ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విశాలభారతి, ఆంధ్రప్రదేశ్:**

ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్వహించిన 'ప్రజా ప్రస్థానం' పాదయాత్ర నుంచి పుట్టినవేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రజల కష్టాలను ఆయన చూశారని చెప్పారు. వైఎస్ఆర్ పోరాటానికి కొనసాగింపుగా పేదల పక్షాన నిలబడేందుకే తాను వచ్చానన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఇచ్ఛాపురంలో 'ప్రజా ప్రస్థానం' విజయస్తూపాన్ని ఆమె సందర్శించి నివాళులర్పించారు. అనంతరం స్థానిక నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆ విమర్శల్లో నిజాలు లేవు : వైఎస్ఆర్ పాదయాత్ర ఇచ్ఛాపురంలోనే

..మిగతా 2 లో

# అన్ని పార్టీల్లోనూ బాబు క్యాంపెయినర్లు

- నాకు ఆ అవసరం లేదు
- ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు
- అక్కాచెల్లెమ్మలే నాకు స్టార్ క్యాంపెనర్లు
- చంద్రబాబు కోసం పక్కరాష్ట్రాల వాళ్ల ప్రచారం
- దత్తపుత్రుడు, వదినా, మీడియా అధిపతులు కూడా.
- ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

టీడీపీ అధినేత చంద్రబాబు ఏనాడూ ఒక్క మంచి పని కూడా చేయలేదని ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. చెడు మాత్రమే చేసిన చంద్రబాబుకు గజదొంగల ముఠా ఉందని అన్నారు. రామోజీరావు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, వీళ్లకు తోడు దత్త పుత్రుడు ఉన్నారని ఎద్దేవా చేశారు. వీళ్లకు మనం ప్రతిరోజూ సమాధానం చెప్పుకోవాల్సి వస్తోందని అన్నారు. వైసీపీ పాలనలో ప్రతి ఇంట్లో మేలు జరుగుతున్నా మీడియా మొత్తం తన వైపే ఉండటంతో ఏం చెప్పినా చెల్లుబాటు అవుతుందని చంద్రబాబు భావిస్తున్నారని చెప్పారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో వైఎస్సార్ ఆసరానిధుల జమ కార్యక్రమంలో జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఏ సంక్షేమం చేయకపోయినా, ఆయనను ఆకాశానికి ఎత్తేసేందుకు స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని జగన్ అన్నారు. పక్క పార్టీల్లో, పక్క రాష్ట్రంలో ఆయనకు స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని చెప్పారు. దత్తపుత్రుడు (పవన్) ఒక స్టార్ క్యాంపెయినర్ అయితే, ఆయన వదిన (పురందేశ్వరి) మరో స్టార్ క్యాంపెయినర్ అని విమర్శించారు. పక్క రాష్ట్రంలో శాశ్వతంగా ఉండే మీడియా అధిపతులు చంద్రబాబుకు క్యాంపెయిన్

..మిగతా 2 లో




# రాష్ట్రంలో ఫోరెన్సిక్ సెంటర్..

- మరో అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి
- జూమ్‌టెక్నాలజీతో కలిసి ఏర్పాటుకు రష్యా ఏసీఈ ల్యాబ్‌ఎంవోయూ
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో ఏసీఈ ప్రతినిధుల భేటీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో మరో అంతర్జాతీయ ప్రతిష్టాత్మక సంస్థ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. డిజిటల్ ఫోరెన్సిక్, డేటా రికవరీలో దిగ్గజ కంపెనీ అయిన రష్యాకు చెందిన ఏసీఈ ల్యాబ్ జూమ్ టెక్నాలజీస్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో

..మిగతా 2 లో

# పార్లమెంట్ ఎన్నికల్లో..
# బీఆర్ఎస్‌కు ఒక్క సీటూ రాదు

- దోపిడీదారుడు జగదీశ్ రెడ్డికి జైలు ఖాయం
- కేటీఆర్, కవితకు కూడా కారాగారం తప్పదు
- 200 యూనిట్ల లోపు వారికి ఫిబ్రవరి నుంచి ఫ్రీ కరెంట్
- కాళేశ్వరం అక్రమాలపై విచారణ నడుస్తోంది..
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ గా ఎదిగిన మాజీ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డికి జైలు తప్పదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్, కవితకు కూడా కారాగారం తప్పదని పేర్కొన్నారు. భూదోపిడీ దారుడు జగదీశ్ రెడ్డికి తనను విమర్శించే స్థాయి లేదని అన్నారు. జగదీశ్ రెడ్డి రేపో, మాపో జైలుకు వెళ్లడం ఖాయమని చెప్పారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు పథకాలను ప్రారంభించామని, వచ్చే నెల నుంచి 200 యూనిట్ల లోపు వినియోగదారులకు ఫ్రీ కరెంటును అమల్లోకి తెస్తామని అన్నారు. ప్రతి రోజూ దాదాపు రూ. 10 కోట్లు వెచ్చించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. రెండు నెలల్లో సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందించబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నాశనం చేసిందని, నష్టాల ఊబిలోకి నెట్టేసిందని కోమటిరెడ్డి

..మిగతా 2 లో



# సీఎంను కలిసిన.. నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**మొదటిపేజీ తరువాయి**

సమాచారం ఇవ్వకపోడం సంచలనంగా మారింది. మరోవైపు సీఎంతో భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మర్యాదపూర్వకంగానే ముఖ్యమంత్రిని కలుసుకోవడం జరిగిందని బీఆర్ఎస్ఎమ్మెల్యేలు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పనుల విషయమై మాత్రమే ముఖ్యమంత్రితో చర్చించామన్నారు. ఎమ్మెల్యేల భద్రత, ప్రోటోకాల్ సమస్యలపై సీఎంతో నలుగురం ఎమ్మెల్యేలం చర్చించామన్నారు. ఇంతకు మించి ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్న సునీతా లక్ష్మారెడ్డి, రేపు మీడియాకు క్లారిటీ ఇస్తామంటూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన అనంతరం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. లండన్ వేదికగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీంతోపాటు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి చెందిన 39 ముక్కలు చేస్తామని సంచలన ప్రకటన చేశారు. ఆ పార్టీకి చెందిన 30 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలుసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది.



# బీజేపీ చేతిలో జగన్ కీలుబొమ్మ

**మొదటిపేజీ తరువాయి**

ముగిసింది. ప్రజల కష్టాలను చూసి ఆయన ఒక్క అవకాశం అడిగారు. సీఎం అయ్యాక 46 లక్షల మందికి పక్కా ఇళ్లు కట్టించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల మేలు కోసం ఇదే ఇచ్ఛాపురం నుంచి నా ప్రస్థానం మొదలైంది. దీన్ని ప్రజలు ఆశీర్వదించాలి. కాంగ్రెస్ పార్టీ తరపున పథకాలన్నీ వైఎస్ఆర్ అమలు చేశారు. వైఎస్ఆర్‌కి కాంగ్రెస్ ఎంత బలమో ఆయనకీ కాంగ్రెస్ అంతే బలం. రాజశేఖర్‌రెడ్డిని అవమానించిన పార్టీ అని కొందరు విమర్శలు చేస్తున్నారు. ఆ విమర్శల్లో నిజాలు లేవు. వైఎస్ఆర్ అంటే ఇప్పటికీ పార్టీ అధిష్ఠానానికి అభిమానం ఉంది. ఆ విషయాన్ని స్వయంగా సోనియా గాంధీయే నాకు చెప్పారు. రాజీవ్ గాంధీ చనిపోయాక కూడా ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు పెట్టారు. అది తెలియక చేసిన తప్పు కానీ తెలిసి చేసింది కాదు. 'హోదా' తెస్తా అనే మాటలు ఇప్పుడు ఎక్కడికి పోయాయి?. జీవించినంత కాలం బీజేపీకి వైఎస్ఆర్ వ్యతిరేకి. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉంది. బీజేపీ ఇక్కడి పార్టీలు తొత్తులుగా మారాయి. ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా ప్రభుత్వం వాళ్ల చేతుల్లో ఉంది. బీజేపీ కీలుబొమ్మలా జగన్ ప్రభుత్వం మారింది. రాష్ట్రాన్ని ఆ పార్టీ మోసం చేసింది. ఒక్క రోజు కూడా జగన్ ప్రత్యేక హోదా గురించి అడగలేదు. 25 మంది ఎంపీలను ఇస్తే 'హోదా' తెస్తా అనే మాటలు ఇప్పుడు ఎక్కడికి పోయాయి? రాహుల్‌గాంధీ మొదటి సంతకం ప్రత్యేకహోదాపైనే పెడతానని చెప్పారు. రాష్ట్రం గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్. వైఎస్ఆర్ ఆశయాలను అందరం బతికిద్దాం అని షర్మిల అన్నారు.

**షర్మిలను కలిసిన బెంతొరియా ప్రతినిధులు**

తమను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ బెంతొరియా ప్రతినిధులు షర్మిలకు వినతిపత్రం అందజేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు మెళియాపుట్టిలో తమ సామాజిక వర్గం ఉందని తెలిపారు. కులం పరంగా ఎలాంటి గుర్తింపునకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు, ఉద్యోగాలకు అర్హత పొందేలా సమగ్ర ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారని, వైసీపీ ప్రభుత్వం గత ఏడాది జనవరి 30 నుంచి వాటిని నిలిపివేసిందని షర్మిల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పునరుద్ధరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తమకు న్యాయం చేయాలని కోరారు.

**జగన్‌ను ఇకపై అలానే పిలుస్తా : వైఎస్ షర్మిల**

ఇచ్ఛాపురం : తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూపిస్తామంటూ వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి చేసిన సవాల్‌పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. అభివృద్ధిని చూసేందుకు తాను సిద్ధమని, తేదీ, సమయం చెప్పాలని ఛాలెంజ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఆమె ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణికులతో వివిధ అంశాలపై ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బస్సులోనే మీడియాతో ఆమె మాట్లాడారు. సీఎంను తాను జగన్‌రెడ్డి అంటే సుబ్బారెడ్డికి నచ్చడం లేదన్నారు. ఇకపై ఆయన్ను అన్న గారు అనే అంటానని వ్యాఖ్యానించారు. సుబ్బారెడ్డి గారూ మీ సవాల్‌ను స్వీకరిస్తున్నా. మీరు చేసిన అభివృద్ధిని చూపించండి. దానిని చూసేందుకు నేను సిద్ధం. తేదీ, సమయం మీరు చెప్పండి. లేదంటే నేను చెబుతా. అభివృద్ధి పరిశీలనకు మేధావులను కూడా పిలుద్దాం. నాతో పాటు మీడియా, ప్రతిపక్షాలు కూడా వస్తాయి. చేసిన అభివృద్ధి ఏంటో అందరికీ చూపించండి. మీరు చెప్పిన రాజధానులు ఎక్కడ? కడతామన్న పోలవరం ప్రాజెక్టు ఎక్కడ?'' అని షర్మిల నిలదీశారు.

**ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన వైఎస్ షర్మిల**

ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆర్టీసీ బస్సులో మంగళవారం ప్రయాణించారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తున్న ఆమె.. కంచిలి నుంచి ప్రజాప్రస్థానం పైలాన్ వరకు బస్సులో వెళ్లారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



# అన్ని పార్టీల్లోనూ బాబు క్యాంపెయినర్లు

**మొదటిపేజీ తరువాయి**

చేస్తుంటారని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలోకి వెళ్లిన చంద్రబాబు అభిమాని కూడా ఆయన స్టార్ క్యాంపెయినరే అని అన్నారు. పసుపు, కమలాల మనుషులతో పాటు చాలా మంది స్టార్ క్యాంపెయినర్లు ఆయనకు ఉన్నారని చెప్పారు. వీరిలో కొందరు వేదికలపై కనిపిస్తే, మరికొందరు టీవీల్లో కనిపిస్తారని చెప్పారు. బాబును భుజాన మోసే ముఠాలో చాలా మంది ఉన్నారని అన్నారు. తనకు ఒక్క స్టార్ క్యాంపెయినర్ కూడా లేరని, మన ప్రభుత్వంలో మంచి జరిగిన ప్రతి ఇంటిలోని అక్కాచెల్లెమ్మలే తన స్టార్ క్యాంపెయినర్లు అని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు : టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ స్థాయి నుంచి సీఎం స్థాయి వరకు లంచాలిస్తేనే పనులు జరిగేవని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. వైసీపీ పాలనలో అక్కాచెల్లెమ్మల ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఈ మంచి ఎందుకు జరగలేదని అందరూ ఆలోచించాలని సూచించారు. గతంలో దోచుకో, పంచుకో అన్నట్టుగా ఉండేదని, ఇప్పుడు మీ బిడ్డ బటన్ నొక్కితే, నేరుగా మీ ఖాతాల్లోకి డబ్బు జమ అవుతోందని, ఈ తేడాను గమనించాలని కోరారు. పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు ఆ తర్వాత ఆ మాటను గాలికొదిలేశారని జగన్ విమర్శించారు. చంద్రబాబుతో పొదుపు సంఘాలకు నష్టం జరిగిందని అన్నారు. ఇప్పుడు అవే పొదుపు సంఘాలు మంచి శాతంతో గ్రేడులు సాధించి గర్వంగా నిలబడ్డాయని చెప్పారు. కుట్రలు, కుతంత్రాల జెండాలు కట్టడమే చంద్రబాబు అండ్ కో అజెండా అని, ప్రజల గుండెల్లో గుడి కట్టడమే మీ జగన్ అజెండా అని అన్నారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే తన లక్ష్యమని చెప్పారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా నిధుల జమ కార్యక్రమంలో జగన్ పాల్గొన్నారు

# హైదరాబాద్ నీటి సరఫరాకు డేంజర్ బెల్స్!

- నాగార్జున సాగర్‌లో ప్రస్తుతం నీరు 18 టీఎంసీలే..
- సాగర్‌లో తెలంగాణ వాటా 7 టీఎంసీలు మాత్రమే..
- జంట నగరాలకు నెలకు 1. 6 టీఎంసీ నీళ్లు అవసరం..
- జులై వరకు నీటి సరఫరా కష్టమే అంటున్న నిపుణులు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



నాగార్జున సాగర్ డ్యామ్‌లో నీటి మట్టాలు తగ్గుముఖం పట్టడంతో హైదరాబాద్ నీటి సరఫరాకు డేంజర్‌బెల్స్ మోగుతున్నాయి. కేఆర్ఎంబీ ఆమోదించిన రెండు రోజుల కిందనే ఆంధ్రప్రదేశ్ తన అవసరాల కోసం ఐదు టీఎంసీల నీటి డ్రాయల్‌ను పూర్తి చేయడంతో, ప్రాజెక్టు కనిష్ట డ్రాడౌన్ స్థాయి (ఎమ్‌డిడిఎల్) 510, అడుగుల కంటే 18 టీఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉంది. ఇందులో నల్గొండ, ఖమ్మం జిల్లాలతో పాటు జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు తెలంగాణ రాష్ట్రానికి కేవలం 7 టీఎంసీల వాటా మాత్రమే ఉంటుంది. హైదరాబాద్ కమాండ్ ఏరియాలోని ఇతర పట్టణాలతో పాటు రాష్ట్ర రాజధాని మరియు దాని సబర్బన్ మునిసిపాలిటీల నివాసితుల తాగునీటి అవసరాలను తీర్చడానికి ఒక నెలలో 1.6 టీఎంసీ అవసరం. తాగునీటి సరఫరా అవసరాన్ని కనీసం మరో ఆరు నెలలు అంటే ఫిబ్రవరి నుంచి జూలై వరకు అన్ని విధాలుగా ఆదుకోవాలి. కృష్ణా నదీ పరీవాహక ప్రాంత ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లోలు ఆలస్యంగా వస్తుంటాయి. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నిల్వలో రాష్ట్ర వాటా మే నెల ప్రథమార్థం వరకు మాత్రమే ఉంటుంది. కర్ణాటక నుంచి 10 టీఎంసీలు, పశ్చిమ మహారాష్ట్రలోని కోయినా డ్యాం నుంచి 30 టీఎంసీల నీరు కావాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినా ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. నాగార్జున సాగర్ డ్యామ్ నుంచి తాగునీటి అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా నీటిని ఉపయోగించడాన్ని పరిమితం చేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు మొదట అంగీకరించాయి. కానీ ఏపీ ఇప్పటివరకు కట్టుబడి లేదు. నీటిపారుదల శాఖ అధికారుల ప్రకారం, ఏపీకి ఇచ్చిన చివరి నీటి విడుదలలో ఎక్కువ భాగం సాగునీటి అవసరాల కోసం మళ్లించబడింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం 510 అడుగులకు చేరిన తర్వాత నీటిమట్టం తీయడం చాలా కష్టమైన పని. సాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తోడేందుకు అప్రోచ్ కెనాల్ తవ్వాలి.

# పార్లమెంట్ ఎన్నికల్లో.. బీఆర్ఎస్‌కు ఒక్క సీటూ రాదు

**మొదటిపేజీ తరువాయి**

ఆరోపించారు. 82 ఏండ్ల యంగ్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డిని సీఎండీగా నియమించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులు, చత్తీస్ గఢ్ నుంచి కరెంటు కొనుగోళ్లను నామినేషన్ పద్ధతిన కాంట్రాక్టుకు ఇచ్చి 70 వేల కోట్ల రూపాయల నష్టం చేసిన పెద్దమనిషి ప్రభాకర్ రావు అని ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి మీటింగ్ ఏర్పాటు చేసి రమ్మంటే ప్రభాకర్ రావు దాక్కున్నారని ఆరోపించారు. ఆయన ఎక్కడ దాక్కున్నా పోలీసులు వయస్సును చూడకుండా అరెస్టు చేసి తీరుతారని చెప్పారు. 200 యూనిట్లలోపు ఉచితంగా కరెంటు ఇవ్వకపోతే తమ ఇంటికి వెళ్లాలని జగదీశ్ రెడ్డి మాట్లాడటంపై కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికలకు ముందు కేసీఆర్ నిరుద్యోగులకు రూ. 3,016 భృతి ఇస్తామని ప్రకటించారని, తాము రెచ్చగొట్టి ఉంటే కేసీఆర్ ఫాం హౌస్ ఉండేదా..? అని ప్రశ్నించారు. జగదీశ్ రెడ్డి లీడర్ కాదని కేసీఆర్ దగ్గర బ్రోకర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు వేల ఓట్ల మెజార్టీతో బయటపడ్డ జగదీశ్ రెడ్డిది తనపై విమర్శలు చేసే స్థాయి కాదన్నారు. జగదీశ్ రెడ్డి హంతకుడు, దోపిడీదారు, అవినీతి పరుడని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్కూటర్ మీద తిరిగిన జగదీశ్ రెడ్డికి మెయినా బాద్ మండలంలో 80 ఎకరాల ఫాంహౌస్ ఎక్కడిదని ప్రశ్నించారు. నాగారంలో రూ. 60 కోట్లు పెట్టి ఇల్లు ఎలా కట్టారన్నారు. కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ రావుకు మతి భ్రమించిందని, మెంటల్ ఆస్పత్రికి పోవడం పక్కా అని అన్నారు.



# రాష్ట్రంలో ఫోరెన్సిక్ సెంటర్..

**మొదటిపేజీ తరువాయి**

అత్యాధునిక ఫోరెన్సిక్ సెంటర్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఏసీఈ లాబ్ సీఓఓ మ్యాక్స్ పుతివ్ సేవ్, జూమ్ టెక్నాలజీస్ సీఓఓ తోపాటు ఆ సంస్థల ప్రతినిధులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. తాము ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రతిపాదనలపై మంత్రికి వివరించారు. ప్రభుత్వ పరంగా కావాల్సిన సహాయ సహకారాల గురించి వారు చర్చించారు. 129 దేశాల్లో తమ సంస్థ కార్యకలాపాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబకు సంస్థ ప్రతినిధులు తెలిపారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో ఆయా దేశాల దర్యాప్తు సంస్థలతో కలిసి పనిచేస్తున్న అనుభవం తమకు ఉందని వివరించారు. డేటా లాస్, డిజిటల్ ఇన్వెస్టిగేషన్ సవాళ్లను అధిగమించడానికి భారతీయ వ్యాపారాలు, బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, దర్యాప్తు సంస్థలకు తాము సహకరిస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేకమైన సాంకేతికతతో ఉన్నత స్థాయి నైపుణ్యాలు కలిగిన సాంకేతిక నిపుణులతో ఆయా సంస్థలకు తాము వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడంలో నిష్ణాతులమని తెలిపారు.

తెలంగాణలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున కావాల్సిన తోడ్పాటును అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వారికి హామీ ఇచ్చారు. తెలంగాణలో ఆ సంస్థ యూనిట్‌ను ఏర్పాటు చేయడాన్ని మంత్రి స్వాగతించారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన టిబెటన్ ప్రతినిధులు టిబెటన్ పార్లమెంట్ ఇన్ ఎక్సైల్ ప్రతినిధులు మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. టిబెట్‌కు సార్వభౌమాధికారాన్ని కల్పించడానికి భారత ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి కలిసిన వారిలో మాంక్ గేశే అతుక్ సెతాన్, ఎంపీ సెరింగ్ యంఫ్చెన్, దొండప్ తాషి తదితరులు ఉన్నారు.

# కేటీఆర్, హరీశ్ రావు అమరులకు సారీ చెప్పండి

- అహంకారం వల్లే బీఆర్ఎస్ ఓడింది
- కష్టపడ్డ వాళ్లకు ఆ పార్టీలో గుర్తింపు ఉండదు
- బీజేపీ నేత రఘునందన్ రావు

**విశాలభారతి,హైదరాబాద్:**



తెలంగాణ అమరవీరులకు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. కష్టపడేవారికి భారాసలో ఏనాడూ గుర్తింపులేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి సీట్లు ఇస్తామని కేటీఆర్, హరీశ్‌రావు అమరవీరుల స్తూపం వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ పేరును ప్రచారానికి ఉయోగించుకుని ఉద్యమకారులకు అన్యాయం చేశారని ఆరోపించారు.

''రాష్ట్రం ఏర్పడిన తర్వాత కీలక పదవుల్లో ఉంటూ రూ. వందల కోట్లు సంపాదించిన అధికారులకు రాజకీయ పదవులు కట్టబెట్టారు. సీట్లు అమ్ముకోవడం.. డబ్బు దండుకోవడమనే ఆలోచనతో భారాస పనిచేస్తోంది. కాంగ్రెస్, భాజపా సిద్ధాంతపరంగా విభిన్నమైన పార్టీలు. రెండు ఒకటేనని భారాస దుష్ప్రచారం చేస్తోంది. ఇతర పార్టీలతో మా పొత్తులు పెట్టుకోదు. అహంకారం వల్లే భారాస నేతలు ప్రజలకు దూరమయ్యారు'' అని రఘునందన్‌రావు అన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో బరిలోకి నా కుమారుడు

- పార్టీ అవకాశం ఇస్తే పోటీ
- ఇవ్వకపోయినా పార్టీ వీడే ఆలోచన లేదు
- నల్గొండ నుంచి ఎంపీగా బరిలోకి దింపుతా
- పదవి కాలం ముగిసే వరకు నేనే ఉంటా
- శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**విశాలభారతి, హైదరాబాద్:**



పార్టీ ఆదేశిస్తే తన కుమారుడు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించిన ఆయన మరో మూడు, నాలుగు రోజుల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోటీ చేయడం వేరని, ఇప్పుడు వేరని అన్న ఆయన, రాజకీయాల్లో అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థి ఎవరూ ఉండరని అన్నారు. 'అధికారంలో లేనప్పుడు పోటీ చేసి కేడర్ను కాపాడుకోవాలన్నదే మా ఆలోచన. 2027 నవంబర్ వరకు నా పదవీ కాలం ఉంది, ఆ తర్వాత మిగతా విషయాలు ఆలోచిస్తాను. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని నియోజకవర్గాల్లో తీవ్ర పోటీ ఉంటుంది. కేటీఆర్ కలిసినపుడు అమిత్ రెడ్డికి టికెట్ అంశం చర్చకు వచ్చింది. మూడు, నాలుగు రోజుల్లో స్పష్టత వస్తుంది. అందరికీ సంతృప్తి, వ్యతిరేకత ఉండదు.' అని గుత్తాసుఖేందర్ రెడ్డి అన్నారు.

ప్రస్తుతం పార్టీని, కేడర్‌ను కాపాడుకోవడం ప్రధాన సమస్యని గుత్తా అన్నారు. గాలి వచ్చింది పార్టీ ఓడిపోయిందని, వాతావరణం తప్ప ఓటమికి ఎవరో వ్యక్తులు కారణం కాదని తెలిపారు. అమిత్ రెడ్డి జిల్లా నేతలను అందరినీ కలిశారని చెప్పారు. నల్గొండ, భువనగిరిలో ఎక్కడ అవకాశం ఇచ్చినా అక్కడ పోటీ చేస్తారని పేర్కొన్నారు. పార్టీ అన్ని అంశాలు చూసుకుంటుందన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా సీఎం, మంత్రులు చేయాల్సిన పనులు చేయాలన్న ఆయన సీఎం రేవంత్ రెడ్డిపై వచ్చిన ఫిర్యాదులను సభా హక్కుల ఉల్లంఘన కమిటీకి పంపుతానని చెప్పారు.

"మండలి డిప్యూటీ ఛైర్మన్ సభా హక్కుల ఉల్లంఘన కమిటీకి నేతృత్వం వహిస్తారు, కమిటీ ఏర్పాటు కాలేదు. కృష్ణా బోర్డు పరిధిలోకి శ్రీశైలం, సాగర్ పోతే తెలంగాణకు గొడ్డలి పెట్టు. నల్గొండ, పాలమూరు ప్రాజెక్టులపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. కృష్ణా జలాలు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. నదీ జలాలు ప్రధాన అంశంగానే తెలంగాణ ఉద్యమం జరిగింది. ప్రాజెక్టులు బోర్డు పరిధిలోకి పోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. మా జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి . నీటిపారుదల శాఖ చూస్తున్నారు, పూర్తి బాధ్యత తీసుకొని త్వరగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయించాలి" అని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.




# పీర్జాదిగూడ మేయర్‌కు అవిశ్వాస గండం?

- జక్కా వెంకట్ రెడ్డికి తప్పని తలనొప్పి
- ఫలించని కార్పొరేటర్ల గోవా టూర్
- అవిశ్వాసానికే మెజారిటీ సభ్యుల మొగ్గు
- అవినీతి అక్రమాలే అవిశ్వాసానికి కారణమా !

**మేడిపల్లి, విశాల భారతి:**

పీర్జాదిగూడ మున్సిపల్కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డికి పదవీ గండం తప్పేటట్లు లేదు. రోజు రోజుకు మారుతున్న రాజకీయ సమీకరణలు చూస్తుంటే మేయర్ మార్పు తప్పదనే తెలుస్తోంది. సొంత పార్టీకి చెందిన 16 మంది కార్పొరేటర్లే మేయర్ వెంకట్ రెడ్డిని సీటు నుంచి దించేందుకు అవిశ్వాసం నోటీస్పై సంతకాలు చేసినట్లు సమాచారం. ఒకవేళ అదే నిజమైతే వారం రోజుల్లో అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మేయర్ పదవికి ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

**ఫలించని గోవా టూర్..?**

మేయర్ జక్కా వెంకట్ రెడ్డిపై స్వంత పార్టీకి చెందిన కొందరు కార్పొరేటర్లు గతంలో నుంచే వ్యతిరేకంగా ఉంటూ అసమ్మతి స్వరం వినిపిస్తున్నారు. అయితే వీటన్నింటినీ పక్కన పెడుతూ అప్పటి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి ఇరువర్గాలను సమన్వయం చేస్తూ ముందుకు నడిపించాడు. రాష్ట్రంలో గతేడాది జరిగిన సాధారణ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు కావడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సమీకరణాలు ఒక్కసారిగా మారాయి. దింతో ముందస్తు చర్యల్లో భాగంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లందరిని ఈ నెల మొదటి వారంలో మల్లారెడ్డి అధ్వర్యంలో గోవా విహార యాత్రకు తరలించి అసమ్మతి కార్పొరేటర్లందరిని శాంతింపచేశారు. ఇక పరిస్థితి సద్దుమణిగిందనే అందరూ అనుకున్నారు ఇంతలోన ఎమైందో ఎమో తెలియదు కానీ సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. దీంతో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు మల్లారెడ్డి చేసిన ప్రయత్నాలు ఉత్తవే అయ్యాయని తెలుస్తుంది.

**మేయర్ అవినీతి అక్రమాలే కారణం..?**

పీర్జాదిగూడ కార్పొరేషన్ లో 26 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లే ఉన్నారు. ఇందులో మొదటి నుండి మేయర్ జక్క వెంకట్ రెడ్డి తీరును వ్యతిరేకిస్తూ అప్పుడప్పుడు అసమ్మతి స్వరం వినిపించడం జరిగింది. ముఖ్యంగా డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తో ఇంకొందరు కార్పొరేటర్లు జతకట్టి మీడియా ముఖంగానే మేయర్ ఏకపక్ష నిర్ణయాలను, అవినీతి అక్రమాలను వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అప్పుడు రాష్ట్రంలో బలమైన పార్టీగా బీఆర్ఎస్ ఉండడం, అప్పటి మునిసిపల్ మంత్రి కేటీఆర్ అండదండలు మేయర్ వెంకట్ రెడ్డికి ఉండడంతో పెద్దగా పట్టించుకోలేదు కానీ నేడు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోవడంతో ఇదే అదునుగా భావించిన అసమ్మతి కార్పొరేటర్లు మేయర్ వెంకట్ రెడ్డిపై అవిశ్వాసం పంజా విసిరనట్లు తెలుస్తుంది ఇందులో మేయర్ వెంకట్ రెడ్డి అవినీతి అక్రమాలు ఇక భరించలేకనే అందరం ఒక్కటయ్యామని ఒక కార్పొరేటర్ మీడియా ప్రతినిధులతో అన్నారు.

# నేడు టీఎన్జీవో డైరీ ఆవిష్కరణ



**విశాల భారతి, సిటీ బ్యూరో:** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవో) డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం హుసేనీ (ముజీబ్) తెలిపారు. బుధవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లోని లలిత కళాతోరణంలో సాయంత్రం 5గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరవుతారన్నారు. గౌరవ అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, జనాబ్ మొహమ్మద్ అలీ షబ్బీర్, కోదండరాం, అద్దంకి దయాకర్ పాల్గొంటారని చెప్పారు. 2024 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ సభకు జిల్లా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు , ప్రాథమిక సభ్యులు, వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని సక్సెస్‌చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## వైభవంగా ఆరుద్రోత్సవం

**108 లీటర్ల ఆవు పాలుతో ఏకాదశ రుద్రాభిషేకం**

**పాలకుర్తి, విశాల భారతి :** సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంగళవారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవు పాలు 108 లీటర్ల తో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్ కి ఎన్నికైన విద్యార్థులు



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా మ్యాథమెటిక్స్ ఫోరం వారు నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ 202324 లో సూర్యాపేట మండల స్థాయి పోటీల్లో ఇమాంపేట ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ మరియు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుని జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి శంకర్ నాయక్ తెలియజేశారు. కాగా ఈ పోటీలు కేవలం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించారు. మొత్తం 35 మంది పోటీపడ్డ ఈ కాంపిటీషన్లో మొదటి మరియు ద్వితీయ బహుమతి ఒకే పాఠశాల కైవసం చేసుకోవడం విశేషం.మండల స్థాయిలో ఎన్నికైన ఈ విద్యార్థులు 27 .01.2024 రోజున జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారు.విజేతల వివరాలు ఎం. మనోజ్ (పదవ తరగతి), కె.వర్షిత్ (పదవ తరగతి) ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గైడ్ టీచర్ ఏం.స్వప్నను మరియు విజేతలైన మనోజ్ , వర్షితులను అభినందించారు.




## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

- చివరి గ్రామానికి నీరు అందాలి
- మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** వచ్చే వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా పటిష్ఠ నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మిషన్ భగీరథ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జి.పిలు, మున్సిపాలిటీలలో మిషన్ భగీరథ నీటి సరఫరా పై నిర్వహించిన సమావేశంలో ఆదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, సి.ఈ చెన్నారెడ్డిలతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథకి సంబంధించి న సమస్యలు 22 ఉండగా ముందుగా ఫిబ్రవరి 15 వరకు కనెక్షన్లు, పైప్ డ్యామేజ్ ల 14 పనులను సత్వరమే పూర్తి చేయాలని అలాగే మిగిలిన 8 మేజర్ పనులను ఫిబ్రవరి మాసం చివరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను, ఇంజనీర్లను ఆదేశించారు. వచ్చే వేసవి లో జిల్లాలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందాలని ఆదిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి నియోజక వర్గాల వారీగా మిషన్ భగీరథ పనులను సమీక్షించారు. ఈ సమావేశంలో సి.ఈ. ఓ సురేష్, ఈ.ఈ లు అరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్, డి.పి.ఓ యాదయ్య, ఎంపీడీఓ లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.



## శంకరన్న మీ చుట్టూవున్న కోటరీతో జాగ్రత్త

- ఎమ్మెల్యేను కించపరిచే ఉద్దేశ్యం మాకు లేదు.
- అధికార దాహం అంటున్న నాయకులు రాజీనామా చేసి మాట్లాడాలి.
- జిపి ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ వివాదమే లేదు.
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ సర్పంచ్ లు.

**షాద్ నగర్ విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం వివాదం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనిపై తాజాగా మంగళవారం మండలపరిధిలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్ లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం ప్రోటోకాల్ విషయంలో అధికారులు సూచించిన విధంగానే తాము నడుచుకున్నామని ఎమ్మెల్యేను కించపరిచే ఉద్దేశ్యం తమకు లేదని,అధికారులు సూచించిన విధంగానే తాము ఏర్పాట్లు చేసుకున్నామని కొత్తపేట గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్, ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ లు అన్నారు. మొదట 17తారీకున, తర్వాత 20వ తారీకున, మళ్ళీ 22వ తేదిన అధికారులే ప్రారంభోత్సవానికి సమయం ఇచ్చి తిరిగి నోటీసులు ఇవ్వకుండా తమను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధికారదాహంతో మాట్లాడుతున్నారని విమర్శిస్తున్న ఫరూక్ నగర్ జడ్పీటీసీ వెంకట్రామ్ రెడ్డి, కేశంపేట జడ్పీటీసీ భర్త శ్రవణ్ రెడ్డి లు మొదలు బిఆర్ఎస్ బి ఫామ్ ద్వారా సంక్రమించిన పదవులకు రాజీనామా చేసి మాట్లాడాలని, ఆయన ఇచ్చిన బి ఫామ్ ద్వారా పదవి పొంది అంజయ్య యాదవ్ ది అధికారదాహం అంటున్నారని, పార్టీ మారి కూడా పదవులు అట్టి పెట్టుకున్నది ఎవరో ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఎమ్మెల్యేగా ఎన్నికైన శంకరన్నను కొంతమంది కోటరీగా ఏర్పడి తప్పు ద్రోవ పట్టిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారని,ప్రజల నమ్మకంతో ఎమ్మెల్యేగా ఎన్నికైన శంకరన్న ప్రజలకు సేవచేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

**సర్పంచ్,ఎంపీటీసీల అరెస్ట్ అన్యాయం.**

గ్రామ ప్రజల మద్దతుతో గెలుపొందిన ప్రజా ప్రతినిధులైన సర్పంచ్,ఎంపీటీసీల అరెస్ట్ అప్రజాస్వామ్యం అని వారి అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని సర్పంచ్ లు అన్నారు. దీనిపై కలెక్టర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సర్పంచ్ లు తలసాని వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు,ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, బిఆర్ఎస్ నాయకులు జగన్ రెడ్డి, ఫర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రోటోకాల్ సమస్యలు సృష్టించకండి

**ఇంటెలిజెన్స్ చీఫ్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం సహజమని, ఈ నేపథ్యంలో రాజ్యాంగబద్ధంగా కల్పించిన ప్రోటోకాల్ హక్కును సైతం ఉల్లంఘిస్తూ ఎలాంటి రాజ్యాంగ పదవులు లేని అధికార పార్టీ నాయకులు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, దీని మూలంగా రాజకీయ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నాయని..ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను ఆయన డిజిపి దృష్టికి తీసుకువచ్చారు. అధికారిక కార్యక్రమాల పర్యటనలో పోలీస్ ఎస్కార్ట్ ను తొలగించడం, అధికార పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ప్రభుత్వ అధికారిక సమావేశాల్లో ప్రోటోకాల్ కు విరుద్ధంగా పాల్గొనడం,తదితర చర్యల మూలంగా నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని ఆయన ఫిర్యాదు చేశారు. వెంటనే పై అంశాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథంలో ముందంజ

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 18వ వార్డు అభివృద్ధిలో ముందంజలో ఉందని పీసీసీ సభ్యులు, స్థానిక కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. న్యూ కమ్మగూడ సెయింట్ పాల్స్ స్కూల్ దగ్గర రూ.9.5కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు పనుల సునీల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో న్యూ కమ్మగూడ నుంచి వశిష్ట కాలనీ సహా ఇతర కాలనీలకు వెళ్లే వారికి ప్రయాణ ప్రయాస తగ్గుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం స్థానికులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సహకారంతో తమ వార్డులో దశలా వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. తెలిపారు. సీసీ రోడ్లు, యూజీడీ, మంచినీళ్లు తదితర సౌకర్యాలను ప్రతి కాలనీకి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రావు, వెంకట్ రెడ్డి, అరవింద్, మల్లేష్, ప్రదీప్, సాగర్, దామోదర్ రావు, మరియన్న, వివిధ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**




**విశాలభారతి, కొత్తూరు:** ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నందిగామ మండల చందాయన్ గూడ గ్రామ పరిది లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారిపై షాద్ నాగర్ నుండి కొత్తూరు వైపు ఆర్టీసీ బస్సు అతి వేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చందాయన్ గూడ గ్రామనికి చెందిన రవి తీవ్రంగా గాయపడగా షాద్ నాగర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ మేరకు మృతుడి భార్య అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందిగామ ఎస్సై గోపాల కృష్ణ తెలిపారు.



## టిఎస్ ఎంఈఎస్ఏ క్యాలెండర్ ఆవిష్కరణ

**అదనపు కలెక్టర్ రాహుల్ చేతుల మీదుగా ఆవిష్కరణ**

**మంచిర్యాల, విశాల భారతి:** తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ 2024 సంవత్సరం నూతన క్యాలండర్ ని మంచిర్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాహుల్ చేతుల మీదుగా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మూతిఉల్లా ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. డి మాజర్, గౌరవ అధ్యక్షులు ఇస్మైల్, ఉపాధ్యక్షులు ఎం.డి ఖాజానియజుద్దీన్, ఐ.టి కార్యదర్శి ఎం. డి ఇబ్రహీం, ప్రెస్ & పబ్లిక్ కార్యదర్శి షైక్ హమీద్, కోశాధికారి అజయ్, ప్రశాంత్ తో పాటుగా నాయకులు సాదిక్ , అబూబకర్ సహబ్ ,షోయబ్ జురైర్ సాహెబ్ ,యూసుప్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడల్లో గెలుపోటములు సహజం

- బహుమతుల ప్రదానంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- నగదు బహుమతి దాతలు వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, తవక్కల్ ముస్లిం సొసైటీ

**కొందుర్గు, విశాలభారతి :** క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు స్పోర్టివ్ గా తీసుకుని ముందుకు పోవాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలో గత పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న కొందుర్గు ప్రీమియర్ లీగ్ సీజన్ 4 ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు (ముంబై ఇండియన్స్) రూ.30,000 ద్వితీయ స్థానం రూ .20,000(ఢిల్లీ కాపిటల్స్)నిల్చిన జట్లకు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపోటములు సహజమేనని క్రీడా స్ఫూర్తి తో ముందుకు పోవాలని అప్పుడే భవిష్యత్ లో విజయాలు సాధించగలమని అన్నారు .సీజన్4 విజేతలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సున్నాల శ్రీనివాస్,జగదీశ్వర్ గౌడ్ ,దర్గా రామచంద్రయ్య, రవీందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు, షకుర్ ,స్థానిక నాయకులు బోరిగ నరేందర్, జి బి క్రిష్ణ,శ్రీశైలం, ఈసరి సత్యం, ఆర్గనైజర్లు చినరాజ్ గౌడ్, కావలి ప్రవీణ్,సచిన్, పెరుమాళ్ళ చంద్రశేఖర్, ప్రశాంత్ గౌడ్,సైఫ్,క్రీడాకారులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.




## నేతాజీ జయంతి ని దేశ్ ప్రేమ్ దివస్ గా ప్రకటించాలి

**ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** నేతాజీ జయంతి ని దేశ్ ప్రేమ్ దివస్ గా ప్రకటించాలని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ డిమాండ్ చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి ని పురస్కరించుకొని ఏ. ఐ.ఎస్.బి రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ మాట్లాడుతూ. భారత దేశ స్వాతంత్రం ఉద్యమంలో నేతాజీ అలుపెరగని పోరాటాలను చేసిన ఘన చరిత్ర నేతాజీ ది అని హకీమ్ నవీద్ అన్నారు. బ్రిటీష్. పాలకులను తరిమికొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహా నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. అలాంటి మహా నాయకుడి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. నేతాజీ జయంతి నీ దేష్ ప్రేమ్ దివాస్ గా ప్రకటించాలని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కమిటి పక్షాన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కోశాధికారి రోహిత్, ముబీన్, అరవింద్, మనోజ్ ,నితిన్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు విద్యార్థి ఎంపిక



**సైదాపూర్, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియం లో ఈనెల 21 న జరిగినటువంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 17 Boys విభాగంలో స్కేటింగ్ పోటీల్లో సోమరం ఆదర్శ పాఠశాల విద్యార్థి పి. మణికంఠ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం జరిగింది. ఈ నెల 23 నుండి 25 వరకు హైదరాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు మణికంఠ ఎంపిక అవగా ఆ విద్యార్థిని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా, వైస్ ప్రిన్సిపాల్ మోయిస్ ,ఫిజికల్ డైరెక్టర్ ఉయ్యాల విష్ణు వర్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**సైదాపూర్, విశాల భారతి:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ లో నేతాజీ అభిమానులు(సైదాపూర్) మొలుగూరి హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైదాపూర్ SI జన్ను ఆరోగ్యం, సైదాపూర్ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు కొండా గణేష్, వెన్కెపల్లి MPTC జంపాల సంతోష్, సైదాపూర్ MPTC తొంట ఓదెలు, పలు గ్రామాల సర్పంచ్ లు హాజరయి పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా SI ఆరోగ్యం, హరికృష్ణ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణ త్యాగానికి వెనుకాడకుండా భారత సైన్యాన్ని స్ఫూర్తి, ధైర్యం, ఇస్తూ [illegible] దేశం కోసం,ఆరోగ్యం ను కూడా లెక్కచేయకుండా బ్రిటిష్ వారిని ఎదిరించిన మహా నేత అని అన్నారు. ఒక పక్క గాంధీ.. ఇతర నేతలంతా శాంతితో స్వాతంత్ర్యం వస్తుందని నమ్మితే,నేతాజీ యుద్ధం చేసి స్వాతంత్రం తెచ్చుకోవాలని సైన్యాన్ని ఏకం చేసి మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛనిస్తానని పోరాటం చేసి జననమే తప్ప మరణం లేని ఏకైక అని అన్నారు. అలాంటి మహనీయుని జయంతిని కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వలు అధికారికంగా నిర్వహించకపోవడం చాలా బాధాకరమణి అన్నారు. ఈ కార్యక్రమంలో పొడిశెట్టి అరుణ్, వార్డు సభ్యులు పోడిశెట్టి అజయ్,అనిల్,గడ్డం శేఖర్ కుమార్,గొల్లపల్లి యాదగిరి, గోపగాని నవీన్, మాదేపు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 4లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
బుధవారం, 25.01.2024
హైదరాబాద్


# అవిశ్వాసాన్ని వ్యతిరేకించిన దళిత సంఘాలు



**అణగారిన వర్గాలపై అగ్రవర్ణాల కుట్రలు సాగనివ్వమని నినాదాలు**

**సూర్యాపేట, విశాలభారతి:** అణగారిన వర్గాలపై అగ్రవర్ణాల కుట్రలు సాగనివ్వమని సూర్యాపేట దళిత మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పై పెట్టిన అవిశ్వాసాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని దళిత సంఘాల నాయకులు, ప్రజలు తీవ్రంగా హెచ్చరించారు. సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ పై పెట్టిన అవిశ్వాసాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో పాటు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గుండగాని నాగభూషణం ఆధ్వర్యంలో తొమ్మిదో వార్డు ప్రజలంతా పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హసేన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని నాగభూషణంలు మాట్లాడుతూ చైర్పర్సన్ అన్నపూర్ణపై అవిశ్వాసం అగ్రవర్ణాల కుట్రపూరిత చర్య అన్నారు.* బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఈ అవిశ్వాసాన్ని తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలన్నారు. ఐదేళ్లు నిండకుండానే దళిత మహిళ అని చూడకుండా అవిశ్వాసం ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. అగ్రవర్ణాల నాయకులు ఆలోచన చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ పై అవిశ్వాస రద్దుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బోలెద్దు దశరథ, బోడ శ్రీరాములు, పాలడుగు పరశురాములు, అశోధా రవి, దాసరి దేవయ్య, దైద వెంకన్న, మద్దూరి కుమార్లతో దళిత సంఘాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మడత కుర్చీ పాటను తక్షణమే తొలగించాలి

**పిడమర్తి భరత్**
**పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు**

**నూతనకల్, విశాలభారతి:** మహేష్ బాబు కథానాయకుడిగా విడుదల అయిన గుంటూరుకారం సినిమాలో విలన్ లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టీ వారి పాత్రలను చెడుగా చూపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు పిడమర్తి భరత్ అన్నారు. స్థానిక నూతనకల్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, అసభ్యకరంగా రాసిన మడత కుర్చీ బూతు పాటని తక్షణమే సినిమాలో నుండి తొలగించాలని సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ మతి భ్రమించిందని. ప్రపంచ కమ్యునిస్టు విప్లవకారులు, మార్కిస్ట్ మహోపాధ్యాయుల పేర్లను ఈసినిమాలో విలన్స్ కి పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తి. శ్రామిక వర్గ సిద్ధాంతం "దాస్ కాపిటల్" రచించి ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశాడు. అలాగే కామ్రేడ్ లెనిన్ మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశాడు. దోపిడీ, పీడన, అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పరిచాడు. అలాంటి మహానేతల పేర్లని గుంటూరుకారం సినిమాలో విలన్స్ కి పెట్టడం తీవ్రమైన అభ్యంతరకరం. అలాగే సినిమాలో అసభ్యకరంగా రాసిన మడతకుర్చీ బూతు పాటను పెట్టడాన్ని పి డి ఎస్ యు తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు చేసిన ఈ ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వీటిని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో రహీం, సంతోష్, మల్లేష్, రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి

**ఎస్ కేయం నేతల పిలుపు**

**సూర్యాపేట, విశాలభారతి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఎస్ కే యం పిలుపులో భాగంగా జనవరి 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మండారి డేవిడ్ కుమార్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకట రెడ్డి, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఎస్ కే యం సూర్యాపేట జిల్లా కన్వీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పోరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం రైతాంగం పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించడం జరిగిందని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు కునుకుంట్ల సైదులు, షేక్ సయ్యద్, కోడి ఎల్లయ్య, మున్న లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొర్రూరు, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాల మేరకు సమిష్టిగా ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ లో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ పరిధి అభివృద్ధి పనులను ముందస్తు ప్రణాళిక బద్ధంగా అవసరాల మేరకు సమిష్టిగా పనులను పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ అభివృద్ధి ఫలాలతోపాటు అవసరాలను బట్టి పనులను చేపట్టాలని, వచ్చే వేసవికాలం సీజన్లో త్రాగునీటి కొరత లేకుండా నూతన పైప్ లైన్ ల ఏర్పాటు చెయ్యాలని, కుక్కల బెడద లేకుండా పట్టి వాటిని ఏసీబీ సెంటర్ కు తరలించి దూర ప్రాంతాల్లో వదిలివేయాలని, అంగడి ప్రహరీ గోడ కోటి రూపాయలతో కట్టినప్పటికీ నిరుపయోగంగా ఉందని దృష్టికి వచ్చిందని దానిపై సమీక్ష నిర్వహిస్తామని, పారిశుద్ధం సరిగ్గా జరగడం లేదని వీధి దీపాలు కరెంటు స్తంభాలు నూతన లైన్ల ఏర్పాటు కొరకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని 550 పోల్స్ అవసరమున్నదని దృష్టికి వచ్చిందని, తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, కరెంటు సమస్యలపై, కుక్కల నివారణ చర్యలపై, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ,పెండింగ్ పనులపై చర్చిస్తూ పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేస్తామని, ప్రజల మీద భారం పడే ఏ ఒక్క పని కూడా చేయొద్దు అని అధికారులకు సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టొప్పో మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వైండింగ్ కు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని, పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పనుల్లో అలసత్వం వహించరాదని కరెంట్ పోల్స్ అవసరం మేరకు నిర్దేశిస్తామని ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను అన్నింటిని ప్రజలోకి తీసుకువెళ్లాలని తీర్మానంలో ప్రవేశపెట్టిన పనులన్నింటినీ వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ జేఏసీ జిల్లా కమిటీ నియామకం

**తొర్రూరు, విశాలభారతి:** తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కమిటీని నియమించి, నియామక పత్రాలను కమిటీ సభ్యులకు రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ మంగళవారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాల్సిందిగా వారు తెలిపారు. దానిలో భాగంగానే "ఓ విద్యార్థి నిరుద్యోగ యువత మేలుకో తెలంగాణను ఏలుకో "అని వారుపిలుపునిచ్చారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. మహబూబాద్ జిల్లా చైర్మన్ గా పంతం విజయేందర్ జిల్లా ఉపాధ్యక్షులుగా పంతం సురేందర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెలిశాల శ్యామ్ జిల్లా కార్యదర్శిగా వేల్పుకొండ సురేష్ సంయుక్త కార్యదర్శిగా యనమాల రాజును నియమించారు. నూతన జిల్లా చైర్మన్ గా నియమితులైన పంతం విజయేందర్ మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్లుగా విద్యార్థి నిరుద్యోగ జేఏసీని నడుపుతూ విద్యార్థి నిరుద్యోగులకు నిజమైన బలమైన గొంతుక గా విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మారిందని ఇప్పుడు రానున్న రోజుల్లో విద్యార్థి నిరుద్యోగ జేఏసీని రాష్ట్రంలో బలమైనటువంటి శక్తిగా తీర్చిదిద్దుతున్న మానవతరాయ్ కి నూతన కమిటీ సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మాపై నమ్మకంతో ఈ కమిటీని ప్రకటించినందుకు, బాధ్యతగా నిరుద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఓయూ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు పట్ల నాగరాజు, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రాహం స్టేయెన్ వర్ధంతి

**జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్**

**సూర్యాపేట, విశాలభారతి :** జిల్లా కేంద్రంలోని మన్నా చర్చ్ లో బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రాహం స్టేయిన్ 25 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో పాటు పాస్టర్ లు ఘన నివాళులు అర్పించినారు. అనంతరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ క్రీస్తూ హత సాక్షి, క్రిస్టియన్ మిషనరీ గ్రాహం స్టేయిన్ (58) తన ఇద్దరు కుమారులు (పిలిఫ్ (10), తిమోతి(6) )లను 23 జనవరి 1999న, మతోన్మాదులు సజీవంగా జీపులో నిద్రిస్తున్నా గ్రాహం స్టేయిన్ తో పాటు తన ఇద్దరు కుమారులను అతి కిరాతంగా కాల్చి చంపారని ఆవేదన వెలిబుచ్చారు. భారత దేశంలోని యావత్తు ప్రజానీకం ఈ సంఘటనపై కలతచెందరని గుర్తు చేశారు. ఇతను గొప్ప మిషనరీ స్టెయిన్స్ 1965 నుండి ఒడిశాలో "మయూర్‌భంజ్ లెప్రసీ హోమ్" అనే సువార్త మిషనరీ సంస్థలో భాగంగా కుష్టు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులను పరిచర్యచేయడం,మరియు దుర్భరమైన పేదరికంలో నివసించే గిరిజన ప్రజలకు విద్యా, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలునిర్వహించేవాడని తెలిపారు.ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు( మన్నా చర్చ్ )గౌరవ సలహాదారులు రెవ. డా పి. మార్క్, రెవ. డా. యం. హాజర్య,రెవ. డా.ఆర్ రూబెన్,నియోజకవర్గ అధ్యక్షులు రెవ. బొక్క ఏలీయా రాజు, టౌన్ పెలోషిఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు జాన్ పాల్, టౌన్ ట్రెజరర్ ఆర్. స్పర్జన్ రాజు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి. ఫిలిఫ్ పాల్గొన్నారు.

# ఓటు నమోదు చేసుకోవాలి



**చిట్యాల, విశాలభారతి:** వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో అర్హులైన పట్టబద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలనీ బిజెపి నకిరేకల్ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ గుండాల నరేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా చిట్యాల ఎమ్మార్వో దశరథ వద్ద ఓటర్ నమోదు చేసుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ అర్హులైన వారందరూ 2020 నవంబర్ ఒకటవ తేదీకి డిగ్రీ పరీక్షలు పాస్ అయిన వారందరూ ఓటు హక్కును డిగ్రీ మెమో ప్రొవిజనల్, ఆధార్ కార్డు ఓటర్ కార్డు ఒక పాస్ ఫోటో తో www.online. ceotelangana.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.




# ఆడపిల్లలను ఎదగనిద్దాం

**చిట్యాల, విశాలభారతి:** మండలఓని వట్టిమర్తి, చిట్యాల పట్టణంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వట్టిమర్తి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా మాట్లాడుతూ ఆడది లేనిదే ఈ సృష్టి లేదని, మమతకు అపురూపం, నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపం అన్నారు. ఆడపిల్ల అంటే మరో అమ్మ అని,ఆడపిల్లలు ఎన్నో రంగాలలో ముందడుగు వేస్తున్నారని వారికి ఉన్నతమైన స్థానాలు కల్పించబడ్డాయని విద్యా, క్రీడా రంగాలలో మరియు రాజకీయ రంగాలలో ఆడపిల్లలు రాణించగలుగుతున్నారని అన్నారు. కిశోర బాలికలకు చదువు యొక్క ప్రాముఖ్యత ఆరోగ్యం గూర్చి తెలపడం జరిగింది. నేటి కిషోర్ బాలికల ఎదుగుదల అనేది మహిళా సాధికారత సాధించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, డా. స్రవంతి, హెచ్ఎం రమేష్, అంగన్వాడి టీచర్లు అరుణ, జ్యోతి, ఇందిర, అరుణ, శోబారాణి, కృష్ణవేణి, బుజ్జమ్మ, ఆశా రజిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలి



**శాలిగౌరారం,విశాలభారతి:** మండల పరిధిలోని నాన్ ఆయకట్టు గ్రామాలైన భైరవునిబండ, తక్కెళ్ళపాడు, ఆకారం వల్లాల, పెర్క కొండారం గ్రామాలకు చెందిన రైతులకు ఉపయోగపడే అసిఫ్ నగర్ కాల్వ పొడగింపుకు కాలువ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను, చీఫ్ సెక్రటరీ ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గోదల నరేందర్ రెడ్డి, మంగళవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అసిఫ్ నగర్ కాల్వ మరమ్మతులకు నిధులను మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలోనే నిధులు మంజూరు కాగానే పనులను ప్రారంభిస్తామని తెలిపారు.




# విద్యుత్ సమస్యల పరిష్కారం


**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్ 1)కు ముఖ్యఅతిథిగా చైర్పర్సన్ కె.తిరుమల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా మొబైల్ నుండి వాట్సాప్, ఆన్లైన్,ఈమెయిల్ ద్వారా గాని సమస్యలను విద్యుత్ అధికారులకు పంపినచో ఆ సమస్యలను రిజిష్టర్ చేసి వెంటనే పరిష్కరిస్తామని, మొబైల్ లేని వాళ్ళు రిజిష్టర్ పోస్ట్ ద్వారా కూడా మీ సమస్యలను తెలుపవచ్చని, లేనిచో విద్యుత్ అధికారులు ఏర్పరచిన సమావేశాల్లో నేరుగా సమస్యలను తెలుపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మెంబర్ చంద్ర దాస్,టెక్నికల్ మెంబర్ నరేందర్, ఎడి అనిల్,సిఎస్ వేణు, ఏఈలు సుధాకర్, రాజవర్ధన్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

**నల్లార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణదేవరావు**

**దేవరుప్పుల, విశాలభారతి:** రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నల్లార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కృష్ణదేవరావు అన్నారు. మంగళవారం దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన "భారత రాజ్యాంగం" అంశంపై విస్తరణ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన తో పాటు నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,విద్యార్థి దశ ఎంతో కీలకమైన దని,ఏమాత్రం తప్పిదాలు చేసిన జీవితం వ్యర్థమవుతుందని,ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ విధించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించి విద్యార్థులు న్యాయ శాస్త్రం అభ్యసించే దిశగా ప్రయత్నించాలని,వారికి తన సహకారం ఉంటుందని అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాధిక, చైతన్య, హరిత కుమారి, రహీమూన్నీసా, రవీందర్, శశిధర్, భవానీ, ఉదయ్ కుమార్, మహేష్, శ్రీనివాస్, ఆదర్శ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అనసూయకు శ్రద్ధాంజలి

**దేవరుప్పుల, విశాలభారతి:** స్థానిక సీనియర్ రిపోర్టర్ ఈటూరి విజయ్ కుమార్ తల్లి అనసూయ దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు టిఆర్ఎస్ నాయకులు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, తీగల దయాకర్, చింత రవి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ కుతాటి నరసింహులు, తాటిపెల్లి మహేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొందుగుల సోమయ్య, శీల తిరుమలేష్, చింత నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
5
బుధవారం,
25.01.2024
హైదరాబాద్





# సమాజానికి మెరికాల్లాంటి విద్యార్థులను అందజేయాలి

**ఉన్నత విద్య మండలి చైర్మెన్ ప్రొ.ఆర్.లింబాద్రి**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వ విద్యాలయ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగం ( ఎంబిఏ ), స్వర్ణోత్సవాలు మంగళవారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభించారు. గత యాభై ఏళ్లలో బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగం వేలాది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిందని, సమాజానికి మెరికల్లాంటి నిపుణులను అందజేసిందని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి అన్నారు. బిజినెస్ మేనేజ్మెంట్ రంగంలో ఓయూకు బలమైన ప్రపంచ స్థాయి పూర్వ విద్యార్థుల సమూహం ఏర్పడిందని ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ప్రొ.వి. వెంకటరమణ అన్నారు. ఓయూ వీసీ ప్రొ. రవీందర్ మాట్లాడుతూ బిజినెస్ మేనేజ్మెంట్ రంగంలో ఓయూ ప్రత్యేకతను వివరించారు.

ఎంబిఏ గ్రాడ్యుయేట్ లకు ప్రపంచ అవకాశాలను మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థల డిమాండ్లను తీర్చడానికి విభిన్న, లోతైన స్పెషలైజేషన్ల అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అనుబంధ కళాశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు,ఓయూలోని క్యాంపస్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగానికి చెందిన ప్రస్తుత మరియు పూర్వ విద్యార్థులతో సహా పెద్ద ఎత్తున హాజరైన వారితో ఠాగూర్ ఆడిటోరియం కిటకిటలాడింది. భోజనానంతర సెషన్‌లో ఐఐఎం బెంగళూరులోని ప్రొఫెసర్ ప్రసన్న చంద్ర, ఐఐఎం అహ్మదాబాద్‌లోని ప్రొ. టివి. రావు స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలు జూమ్ ద్వారా అందించారు. నేడు కూడా ఈ కార్యక్రమం కొనసాగనుందని అయిన చెప్పారు.ఈ కార్యక్రమంలో మేనేజ్ మెంట్ ఫ్యాకల్టీ డీన్ ప్రొ. పి.వెంకటయ్య,హెడ్ ప్రొ. డి.శ్రీరాములు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్ ప్రొ. స్మిత సాంబ్రాణి, ప్రొ. వై.జహంగీర్, ప్రొ. సంపత్ కుమార్, ప్రొ. జి. విద్యాసాగర్ రావు, ప్రొ. వి. సమున్నత, ప్రొ. జి. నరేష్ రెడ్డి, డాక్టర్ జి. విద్యాసాగర్ రావు తో పాటుగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠ్య పుస్తకాల పంపిణీ

**కల్వకుర్తి, విశాల భారతి:** ఐక్యత ఫౌండేషన్ సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కాన్ అండ్ లెర్న్ డిజిటల్ కంటెంట్ పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు ఈ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, ఆకుతోటపల్లి, అమనగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం స్కాన్ అండ్ లెర్న్ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు మాట్లాడుతూ.. మారుతున్న ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కార్పొరేట్ చదువులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఈ స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కంటెంట్ పుస్తకాలు రూపొందించడం జరిగిందని అన్నారు. లెసన్స్ వైస్ గా విభజించి ఒక్కో లెస్సన్ కి ఒక QR CODE రూపొందించి ఆ లెస్సన్ మొత్తం సారాంశం అక్కడ ఉన్న QR CODE ని స్కాన్ చేయడం ద్వారా వీడియో రూపంలో వచ్చేల పొందుపరచడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు ఈ పాఠ్య పుస్తకాలను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఫౌండేషన్ సభ్యులు తిరుపతయ్య, గొడుగు మల్లయ్య, మల్లేష్ నాయక్, తిరుపతి, కొండల్ రెడ్డి, శివ స్థానిక ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నుంచి రూ.2లక్షల ఎల్ఓసి మంజూరు



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన సేని లక్ష్మీ భర్త నర్సయ్య మెదడు సంబంధిత వ్యాధితో నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. వారిది పేద కుటుంబం కావడంతో చికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ని సహాయం కోసం సంప్రదించడంతో ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసి కాపీని ముత్యాల సునీల్ కుమార్ వ్యక్తిగత సహాయకులు నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సహాయంతో సునీల్ కుమార్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# వికలాంగులకు మోటార్ సైకిళ్ల పంపిణీ

- ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి
- అంగన్ వాడి టీచర్లకు డ్యూటీ చీరల పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి:** వికలాంగులకు మోటార్ సైకిళను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పంపిణీ చేశారు. బాల్కొండ నియోజకవర్గానికి చెందిన ఆరుగురు వికలాంగులకు మోటార్ సైకిళ్లను ఆయన మంగళవారం వేల్పూరులో అందజేశారు. నాలుగు రెట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనాలు, రెండు బ్యాటరీ ఆపరేటర్ వీల్ చైర్ లు ఆరుగురికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా అనేక మంది అర్హులైన వికలాంగులు ఉన్నారని, వారందరికీ వాహనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. అంగన్వాడి టీచర్లకు, హెల్పర్లకు డ్యూటీ చీరలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని భీమ్‌గల్ ప్రాజెక్ట్ లో 47 మినీ అంగన్వాడి టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీమా జమున, ఉపేందర్,వైస్ ఎంపిపి సురేష్,జిల్లా ఆర్టిఓ మెంబర్ రాములు,సామ మహిపాల్, ఎమ్మార్వో ,ఎంపిడిఓ ఐసిడిఎస్ సిడిపిఓ భీమ్‌గల్ సుధారాణి, ఎసిడిపిఓ జ్ఞానేశ్వరి, బిఆర్సి కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, బాల్కొండ నియోజకవర్గం డిసేబుల్ వింగ్ కిరణ్,అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




# విశాలభారతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**బాల్కొండ, విశాల భారతి:** విశాలభారతి దినపత్రిక 2024 క్యాలెండర్ ను మంగళవారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆవిష్కరించారు. డిజిటల్ రంగంలో విశాలభారతి దినపత్రికది ప్రత్యేక స్థానం అని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, గోన్ గొప్పుల గ్రామ అధ్యక్షుడు చరణ్, నాయకులు బోజగౌడ్, పలేపు నర్సయ్య, లింబాద్రి, భగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా పామెన జ్యోతి



**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ**

**షాబాద్, విశాల భారతి:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలుగా పామెన జ్యోతి భీంభరత్ ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులురాలు జయమ్మ తెలిపారు. మంగళవారం నగరంలోని గాంధీ భవన్ లో జరిగిన సమావేశంలో షాబాద్ మండలం నరెడ్లగూడ గ్రామానికి చెందిన పామెన జ్యోతి భీంభరత్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిందని, మహిళల సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. దశలవారిగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామన్నారు.




# నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదం

**మాంటిస్సోరి పాఠశాల సీఈవో జార్జ్ థామస్**

**షాబాద్, విశాల భారతి:** క్రీడకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితిసేందుకు క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల సీఈవో జార్జ్ థామస్ అన్నారు. గత రెండు రోజులుగా షాబాద్ పీఆర్ఆర్ స్టేడియంలో మాంటిస్సోరి పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడపోటీలు మంగళవారం ముగియడంతో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరదారుఢ్యం పెరుగుతుందని చెప్పారు. ఆటలో గెలుపోటములు సమానంగా స్వీకరించి, లక్ష్యం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాల మధ్య స్నేహ సంబంధాలను పెంచేందుకు ఇలాంటి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేష్ యాదవ్, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు పోనమోని రమేష్ యాదవ్, తాళ్లపల్లి నాగని రామచంద్రయ్య, పోనమోని వెంకటేష్ యాదవ్, నాయకులు సింగప్ప గూడెం నర్సింహులు, కావాలి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# చైతన్యపురి ఇన్స్ పెక్టర్ పై బదిలీ వేటు



**డీఐ నాగరాజు గౌడ్ కు ఇన్స్ పెక్టర్ గా ఇంచార్జి బాధ్యతలు**

**ఎల్బీనగర్, విశాలభారతి:** చైతన్యపురి ఇన్సిపెక్టర్ నాగార్జునపై బదిలీ వేటు పడింది. చైతన్యపురి ఠాణాలో కోర్టు వారెంట్లు అమలు చేసే బృందంలోని హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ బాబు , కానిస్టేబుల్ బి. మల్లేశం, కోర్టు కానిస్టేబుల్ ఎం.నరేందర్ లు చేసిన తప్పిదానికి ఓ కేసులో నిందితుడి నుంచి రూ.3 లక్షలు లంచం వసూలు చేసి మరో రెండు లక్షలకు ఇబ్బంది పెడుతుండడంతో సంబంధిత వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో పై ముగ్గురు కానిస్టేబుల్ లు ఐదు రోజుల క్రితం ఏసీబీకి పట్టుబడి అరెస్టయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఇన్స్ పెక్టర్ ను మల్టీజోన్ టు కి అటాచ్ చేస్తూ రాచకొండ సిపి బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే పోలీస్ స్టేషన్ లో డీఐగా విదులు నిర్వహిస్తున్న నాగరాజు గౌడ్ కు ఇన్స పెక్టర్ గా ఇంచార్జి బాధ్యతలు అప్పజెప్పారు.

# అడ్మిషన్లు ప్రారంభం

**షాబాద్, విశాల భారతి:** 5 వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవాచ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 202425 విద్యాసంవత్సరానికి గాను 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను భోదిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# యువగళంతో నవశకంకు పునాదులు వేసిన లోకేష్

- ఓయూలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు.
- కేక్ కటింగ్ , బ్రెడ్స్ పంపిణీ.

**సికింద్రాబాద్,విశాలభారతి:** నారా లోకేష్ తాత తగ్గ మనువడు తండ్రికి తగ్గ తనయుడు అని జాతీయ చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్త నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. నారా లోకేష్ యువగళం యాత్రకు ముందు ఎందరో అపహాస్యం ,అనేక విమర్శలు చేసిన సందర్భంగా యాత్రలో పలు లోటుపాట్లను ఎదురొడ్డి 2100 పై చిలుకు గ్రామాల్లో, 97 నియోజకవర్గల్లో 226 రోజుల పాటుగా 3132 కిలోమీటర్స్ నడిచి సత్తా చాటుకున్నారన్నారు. యువ గళంలో అన్ని వర్గాలతో మమేకం అయిన నవశకానికి నాంది పలికిన భవిష్యత్తు నేత అన్నారు. ఈ కార్యక్రమంలో గోపీ, సతీష్ గౌడ్, సతీష్, వేణు, రాము, విరేశ్ ,నాగరాజు,రాజు, వంశీకృష్ణ , వీరబాబు విద్యార్థులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డిపై అపార నమ్మకం ఉంది

- ఓయూలో సీఎంకి పాలాభిషేకం
- టీపీసీసీ నాయకులు కొప్పుల ప్రతాప్ రెడ్డి

**సికింద్రాబాద్,విశాలభారతి:** దావోస్ కేంద్రంగా జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొచ్చిన సందర్భంగా మంగళవారం ఓయు ఆర్ట్స్ కాలేజి ఎదుట ఓయూ జేఏసి రాష్ట్ర చైర్మన్, టీపీసీసీ నాయకులు కొప్పుల ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొప్పుల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవంత్ రెడ్డి గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ కోసం దార్శనికత కలిగిన సీఎంపై రాష్ట్ర ప్రజలకు, మా నిరుద్యోగులకు అపారమైన నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు , బంజారా జన సంఘం అధ్యక్షులు బిక్షపతి నాయక్, నాయకులు పూసల రమేష్, మండ్ల రవి, బంజారా భేరి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నామునాయక్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి, నిరుద్యోగ నాయకులు అశోక్ రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

# దేశం విముక్తిలో బోస్ ది కీలక పాత్ర

- ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు ఇప్ప పృథ్వి రెడ్డి
- సింగరాజుపల్లిలో సుభాష్ చంద్రబోస్ లో 127వ జయంతి



**దేవరుప్పుల,విశాలభారతి:** భారత స్వాతంత్రోద్యమ నేత సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని సింగరాజుపల్లిలో అంబెడ్కర్ పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ నాయకుడు రాపాక శ్రీశైలం, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు ఇప్ప పృథ్వి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వార్డ్ మెంబర్ కొంగరి రాములు, ఎమ్మెస్పీ నాయకులు మహాజన సురేష్, పార్టీ యువజన నాయకుడు తాళ్లపెల్లి వేణు పాల్గొన్నారు. ఇప్ప పృథ్వి రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలకుల చెర నుండి భారతదేశం విముక్తి కావడానికి నేతాజీ ప్రధాన కారణమని, నేతాజీ లేని భారత స్వతంత్ర పోరాటం ఊహించడం కష్టమని అభిప్రాయపడ్డారు. బ్రిటిష్ వలస పాలకులను తరిమి కొట్టిన సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో దేశాన్ని దోచుకుంటున్న ఇక్కడి రాజకీయ నాయకులను తరిమి కొట్టాలని, భ్రష్టుపట్టిన రాజకీయాలను బాగు చేయాలని పిలుపునిచ్చారు. "స్వేచ్ఛ అనేది అడిగితె వచ్చేది కాదు, కొట్లాడి సాధించుకోవాలి" అని సుభాష్ చంద్రబోస్ చెప్పిన మాటల్ని గుర్తుపెట్టుకొని ఈ సమాజంలో మార్పు రావాలంటే వ్యవస్థను ప్రశ్నించాలని, తిరుగుబాటు చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. నేతాజీ కళలు కన్నా దోపిడీ లేని సమాజం, అసమానతలు లేని సమాజం, అవినీతి లేని సమాజం, పేదరికం లేని సమాజం నిర్మించడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలడుగు ప్రవీణ్, రాపాక మహేష్, రాపాక అంజయ్య, రాపాక మధు, తాళ్లపల్లి యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మ్యారేజ్ బ్యూరోలకు సంక్షేమ పథకాలు అందించాలి

- జంటలను కలపడంలో కీలకంగా బ్యూరోలు.
- గౌడ్స్ మ్యారేజ్ బ్యూరోల వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డమీద హరినాథ్ గౌడ్..

**ముషీరాబాద్,విశాలభారతి:** అమ్మాయిలు అబ్బాయిలను కలిపి జంటలుగా చేయడంలో మ్యారేజ్ బ్యూరోల పాత్ర కీలకంగా ఉందని గౌడ్స్ మ్యారేజ్ బ్యూరోల వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డమీద హరినాథ్ గౌడ్ అన్నారు. అలాంటి మాకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను తమకు వర్తింపచేయాలని కోరారు. ఈ మేరకు మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గౌడ్స్ మ్యారేజ్ బ్యూరోల వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో బ్యూరోలా లోగో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డమీద హరినాథ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలోని పది జిల్లాలలో మ్యారేజ్ బ్యూరోలు విస్తరించి ఉన్నాయని తెలిపారు. అమ్మాయిలు అబ్బాయిలను కల్పి ఇరుపక్కలను ఒప్పించి పెళ్లిలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం చాలామంది అబ్బాయి లేదా అమ్మాయిని చూడాలని మ్యారేజ్ బ్యూరోలను ఆశ్రయిస్తున్నారని, ప్రభుత్వం కూడా మ్యారేజ్ బ్యూరోలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గారికి కృతజ్ఞతలు: SKN



వైవిధ్యమైన కథలతో, కమర్షియల్ చిత్రాలు నిర్మిస్తూ, అభిరుచి గల నిర్మాతగా గుర్తింపు పొందిన నిర్మాత ఎస్‌కెఎన్. ఇటీవల ఆయన తన తండ్రిని కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇంకా SKN మరియు అతని కుటుంబం అంతా తన తండ్రి గారి మరణంతో బాధలోనే ఉన్నారు. కాగా ఈరోజు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హైదరాబాద్‌లోని ఎస్ కె ఎన్ నివాసానికి వెళ్లి ఆయనకు ఓదార్పునిచ్చాడు. ఎస్‌కెఎన్ తండ్రి గారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. మొదట్నుంచి అల్లు అర్జున్ యొక్క ప్రతిభ మరియు అంకితభావానికి అమితమైన ఆరాధకుడు అయిన ఎస్ కె ఎన్, ఆయన్ని చాలా గౌరవిస్తారు, ప్రేమిస్తారు. ఈరోజు బన్నీ తన ఇంటికి రావడం ఎస్ కె ఎన్ కి చాలా ఓదార్పునిచ్చింది. ఇలాంటి కష్ట సమయంలో నా ఇంటికి వచ్చినందుకు, నాకు ధైర్యం చెప్పినందుకు నా ప్రియమైన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌గారికి నేను చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మా నాన్నగారి మృతికి ఆయన వచ్చి సానుభూతి మరియు సంతాపం తెలియ చేసినందుకు ధన్యవాదాలు. 'బేబీ', 'టాక్సీవాలా' వంటి విజయవంతమైన చిత్రాలతో ఎస్ కె ఎన్ అందరికి సుపరిచితుడే.

# పచ్చ చీరలో బుట్టబొమ్మ

పచ్చ చీర.. పచ్చ రవికె.. పింక్ డిజైనర్ పరికిణీ.. కాంబినేషన్ గా తలనిండుగా పింక్ గులాబీలు.. వ్వారెవ్వా ఈ లుక్కే అదుర్స్ అని పొగిడేయకుండా ఉంటారా ఎవరైనా? బాపు బొమ్మలా ప్రత్యక్షమైంది అని కొందరు వ్యాఖ్యానిస్తుంటే బుట్టబొమ్మ పింక్ గులాబీల కథేమి? అంటూ మరికొందరు ఆరాలు తీస్తున్నారు. తలలో ఒక గులాబీ సరే కానీ.. బుట్టబొమ్మ నాలుగైదు పింక్ గులాబీలను ఎంత అందంగా జెడ నిండుగా తురిమిందో చూశాక మనసు గిలగిలలాడిపోతోంది. పాత కాలం కోట లాంటి ఇల్లు సెటప్.. చుట్టూ కొబ్బరి చెట్లు పచ్చదనంతో నేచుర్ గుండె గిల్లేస్తోంది. ఇక ఓల్డ్ హెరిటేజ్ భవంతుల్లో బుట్టబొమ్మ హొయలు భంగిమలు చూడతరమా?.. పచ్చ కోకలో పూజా సింగారం మతులు చెడగొడుతోంది. రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా పూజా ఇలా సాంప్రదాయ అవతారంలో కనిపించి ఆశ్చర్యపరిచింది. పూజ హాఫ్ శారీ లుక్ లో కనిపించింది. అందులో చూడముచ్చటగా కనిపించింది. అయితే ఈ చీరందాన్ని చూసిన తర్వాత కాబోయే పెళ్లి కూతుళ్లు ఎంతో ముచ్చటపడిపోయి దాని ధర ఎంత అని ఆరాలు తీస్తున్నారు. ఇంతకీ ఇది ఏ బ్రాండ్? అంటూ వెబ్ లో వెతికేస్తున్నారు. ఈ డిజైనర్ శారీ పాపులర్ బ్రాండ్ 'రా మ్యాంగో' షెల్ఫ్‌ల నుండి వచ్చింది. దీని ధర రూ.1.39 లక్షలు. అయితే పూజా ఇలా ఏం చేసినా కానీ ఇటీవల తనపై ప్రతికూల ప్రభావం బలంగా పని చేస్తోంది. తనపై నెగెటివిటీ స్ప్రెడ్ అవ్వడంతో దాని ప్రభావంతో వరుసగా అవకాశాల్ని కోల్పోయింది. గుంటూరు కారం చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించాల్సి ఉంది. కానీ కొన్ని ఇతర సమస్యల కారణంగా మూవీ నుంచి బయటకు వెళ్లిపోయింది. తరవాత హరీష్ శంకర్ సినిమా నుంచి కూడా వైదొలగిందని కథనాలొస్తున్నాయి. ఇప్పుడు హిందీలో తన OTT అరంగేట్రానికి సిద్ధంగా ఉంది.





# సిద్ధార్థ్ రాయ్' లాంటి కాన్సెప్ట్ తీయాలంటే చాలా ధైర్యం కావాలి

ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్

పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ 'సిద్ధార్థ్ రాయ్' తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమౌతున్నారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ & విహిన్ క్రియేషన్స్ బ్యానర్‌లపై జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యువతను ఆకట్టుకునే ప్రోమోలతో ఇప్పటికే ఈ చిత్రం హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ , దర్శకులు సాయి రాజేష్, వీరశంకర్, లక్ష్మీ భూపాల ఈ వేడుకలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ.. దర్శకుడు యశస్వీ తను నమ్మిందే బలంగా తీసే క్రియేటర్. 'సిద్ధార్థ్ రాయ్' లాంటి సినిమా ఇంతవరకు తెలుగులోనే కాదు ఏ భాషలోనూ రాలేదు. ప్రతి మనిషిలో రెండు కాన్ఫ్లిక్ట్ లు వుంటాయి. ఇలాంటి కాన్సెప్ట్ తీయాలంటే చాలా ధైర్యం వుండాలి. ఇలాంటి సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుంది. హీరో, హీరోయిన్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. సంగీతం, కెమరా వర్క్ చాలా బావుంది. అనుకున్న బడ్జెట్ కి రెండు రెట్లు ఎక్కువ పెట్టి తీశారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్'' తెలిపారు. నిర్మాత ఫణి మాట్లాడుతూ.. కథని నమ్మి ఈ చిత్రాన్ని నిర్మించాం. ఈ కథకు కావాల్సిన ప్రతిది ఉత్తమంగా సమకూర్చాం. చాలా నిజాయితీగా తీసిన సినిమా ఇది. దర్శకుడు చెప్పినట్లే కథని తీశారు. సినిమాలో పని చేసిన అందరికీ థాంక్స్.




# జనవరి 26న బీఫోర్ మ్యారేజ్

తెలుగు తెరపైకి మరో యూత్ ఫుల్ ఎంటర్టైనర్ వచ్చేస్తోంది. యూత్‌ను ఎట్రాక్ట్ చేసే కథతో పాటు మెసెజ్ ఇస్తూ తెరకెక్కిన చిత్రం 'బీఫోర్ మ్యారేజ్'. మూడు దశాబ్దాల క్రితం సుజన ఆర్ట్స్ బ్యానర్‌పై టార్జాన్ సుందరి, ప్రేమ ఘర్షణ, సంసార వీణా.. వంటి సినిమాలు నిర్మించిన వై నాగేశ్వర్ రెడ్డి తనయుడు ఎద్దుల జగదీశ్వర్ రెడ్డి నిర్మాతగా పరిచయమవుతూ హనుమ క్రియేషన్స్ పై నిర్మిస్తున్న మూవీ బిఫోర్ మ్యారేజ్. భరత్ నవీన రెడ్డి హీరోహీరోయిన్లుగా శ్రీధర్ రెడ్డి ఆటాకుల దర్శకత్వం వహిస్తున్నారు... రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న ఎస్.కె.యమ్.ఎల్ మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా ఆది నారాయణ ఈ చిత్రాన్ని సుమారు 100 థియేటర్ లలో విడుదల చేస్తున్నారు... ఈ సందర్భంగా చిత్రయూనిట్ సభ్యులు హైదరాబాద్ ఫిలించాంబర్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. గత ఏడాది చిన్న సినిమాల హవా నడిచింది. ఈ ఏడాది 'హనుమాన్' చిత్రం కొనసాగించిన ప్రభంజనం మాదిరిగానే ఈ సినిమా కూడా హిట్టవ్వాలి. ట్రైలర్ చూస్తే యూత్ కు మంచి మెసేజ్ ఇచ్చినట్టు తెలుస్తుంది. పాటలు బాగున్నాయి. మంచి విజయం సాధించాలని చిత్రయూనిట్‌కు విష్ చేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి నిర్మాత రామ్ సత్యనారాయణ మాట్లాడుతూ... ఈ సినిమా యూత్‌ను బాగా ఆకట్టుకుంటుందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. మ్యూజికల్ హిట్‌గానూ నిలుస్తుందని చెప్పవచ్చు. లేడీ ఓరియంటేడ్ మూవీ మాదిరిగా ఉంది.. హీరోయిన్ బాగా చేసింది. ఇలాంటి సినిమాలను ఆదరించాలి. చిత్రయూనిట్‌కు బెస్టాఫ్ లక్.

# డైరెక్టర్ ప్రశాంత్ వర్మ జై హనుమాన్ సీక్వెల్ అనౌన్స్




ప్రపంచవ్యాప్తంగా 'హనుమాన్' చారిత్రాత్మక విజయం తర్వాత విజనరీ ప్రశాంత్ వర్మ దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందారు. ఈ క్రియేటివ్ డైరెక్టర్, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU) నుండి మరో ఎపిక్ అడ్వెంచర్‌ను మన ముందుకు తీసుకువస్తున్నారు. ప్రీక్వెల్ ముగింపులో ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్ 'అనే సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. భారీ స్థాయిలో తెరకెక్కనున్న ఈ సీక్వెల్‌కి సంబంధించి దర్శకుడు ఇప్పటికే స్క్రిప్ట్‌ని సిద్ధం చేసుకున్నారు. ఇది లార్జర్ దెన్ లైఫ్ కథతో భారీ కాన్వాస్, అగ్రశ్రేణి ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాలతో మునుపెన్నడూ లేని అనుభవాన్ని అందించబోతోంది. ప్రీప్రొడక్షన్ ప్రారంభించడానికి ప్రశాంత్ వర్మ గొప్ప సందర్భాన్ని ఎంచుకున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం రోజున, ప్రశాంత్ వర్మ హైదరాబాద్‌లోని హనుమాన్ ఆలయంలో యాగంలో పాల్గొన్నారు. ప్రాజెక్ట్ కోసం ఆశీర్వాదం తీసుకోవడానికి సినిమా స్క్రిప్ట్‌ను హనుమంతుని విగ్రహం ముందు ఉంచారు. ప్రీప్రొడక్షన్ ప్రారంభించడానికి ఇంతకంటే మంచి సందర్భం తమకు లభించదని వారు భావించారు. రెండు పోస్టర్లను విడుదల చేశారు. ఒకటి ప్రశాంత్ వర్మ హనుమంతుని ముందు నిలబడి స్క్రిప్ట్‌ను పట్టుకున్నట్లు చూపిస్తే, మరొకటి సీక్వెల్ ప్రకటించిన హనుమాన్ నుండి చివరి సీక్వెన్స్‌ను చూపుతుంది. ఈ మాగ్నమ్ ఓపస్ సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తారు.





# క్యూట్ అందాల నభా

నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న ముద్దుగుమ్మ తెలుగు లో మంచి హీరోయిన్ గా నిలుస్తుందని అప్పుడే అంతా అనుకున్నారు. అనుకున్నట్లుగానే ఈ అమ్మడికి డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమాలో మాస్ రోల్ లో కనిపించి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ఆ సినిమా సక్సెస్ హెల్ప్ అవ్వకుండా కరోనా అడ్డు రావడంతో ఈ ముద్దుగుమ్మకు ఎక్కువ ఆఫర్లు రాలేదు. సినిమాలతో ఎక్కువ బిజీ లేకున్నా కూడా సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించడంతో పాటు, తాను ఇస్మార్ట్ బ్యూటీని అంటూ నిరూపించుకునే ప్రయత్నం చేసింది. పెద్దగా స్కిన్ షో చేయకుండానే క్యూట్ అందాలను మరింత క్యూట్ గా చూపిస్తూ నెటిజన్స్ ను కవ్వించే విధంగా ఫోజ్ లు ఇచ్చింది. ఈ ఫోటోలకు నెటిజన్స్ తెగ ఫిదా అవుతున్నారు. ఇలాంటి ఫోటోలు షేర్ చేసి నెట్టింట వైరల్ అయినా కూడా పాపం ఈ అమ్మడికి ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# "మిస్ పర్ఫెక్ట్" ట్రైలర్ లాంచ్

సూపర్ హిట్ వెబ్ సిరీస్ లు అందిస్తూ ప్రేక్షకుల ఆదరణ పొందుతున్న డిస్నీ ఫ్లస్ హాట్ స్టార్.."మిస్ పర్ఫెక్ట్" అనే మరో సరికొత్త సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో నటించారు. "మిస్ పర్ఫెక్ట్" వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ఫ్లస్ హాట్ స్టార్ లో "మిస్ పర్ఫెక్ట్" స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా... డైరెక్టర్ విశ్వక్ ఖండేరావ్ మాట్లాడుతూ నేను ఈ సిరీస్ డైరెక్టర్ గా మారడానికి ఫస్ట్ రీజన్ అధీప్. తనే రైటర్స్ కు పరిచయం దగ్గర నుంచి ప్రాజెక్ట్ టేకాఫ్ అయ్యేవరకు టీమ్ సెట్ చేశారు. అభిజీత్ మెయిన్ రోల్ చేస్తున్నారు అన్నప్పుడు హ్యాపీగా ఫీలయ్యా. ఝాన్సీ, హర్ష గారు ఉన్న షెడ్యూల్స్ అన్నీ ఫన్నీగా ఉండేవి. "మిస్ పర్ఫెక్ట్" మంచి ఎంటర్ టైనర్. హాట్ స్టార్ లో చూడండి. అన్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడం అంటే నాగార్జున గారికి, నాగేశ్వరరావు గారికి చాలా ఇష్టం. అందుకే అన్నపూర్ణ సంస్థ పెట్టారు. ఈ సంస్థలో చాలా మంది కొత్త వాళ్లకు అవకాశాలు ఇచ్చారు. న్యూ టాలెంట్ ను వెలుగులోకి తీసుకురావడమే ఈ సంస్థ ఉద్దేశం. "మిస్ పర్ఫెక్ట్" సిరీస్ తో మేము అదే ప్రయత్నం చేశాం. ఒక చిన్న కథలో బలమైన క్యారెక్టర్స్ ఉండి మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. ఫిబ్రవరి 2న "మిస్ పర్ఫెక్ట్" డిస్నీ ఫ్లస్ హాట్ స్టార్ లో చూడండి. అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.